# ఖమ్మంలో నూతన సాహితీ సంస్థ

ఖమ్మం, ఏప్రిల్ 28 (స్వ. వి.)

ఖమ్మం పట్టణంలో ఏర్పడిన "నవ సాహితి" అనే స్టడీ సర్కిల్ ప్రథమ సమావేశం శ్రీ ఇటికాల నీలకంఠరావు అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు ప్రసంగిస్తూ నేటి ఆధునిక రచనలపై విస్తృత హేతు దృష్టితో, సాహిత్య ప్రమాణాలు పెంపొందింపజేసే రచనలు రావలసిన అవసరం చాలా ఉన్నదనీ, ముఖ్యంగా యువకులపై ఈ బాధ్యత ఎక్కువగా ఉన్నదని అన్నారు. శ్రీ మాదిరాజు రంగారావు మాట్లాడుతూ సాహిత్యం యొక్క ముఖ్యప్రయోజనం హృదయానికి ఆనందం, బుద్ధికి ఆలోచన కలిగించడమే కాకుండా వ్యక్తిలో సామాజిక చైతన్యం కలిగించడం అన్నారు. ఆధునిక సాహిత్యంలో వివిధ ప్రక్రియలను గురించి కవిత్వము, నవల, నాటక రచనాతత్వం గురించి శిల్ప విధానం గురించీ ప్రసంగించారు.

రావు మాట్లాడుతూ నేటి పాశ్చాత్య ప్రక్రియ ఐనా భారతీయ భాషలలో ఒక అపూర్వమైనసమన్వయం వ్యక్తిత్వాన్ని సంపాదించుకొన్నదనీ. పాశ్చాత్య ప్రభావం వల్ల కవిత్వంలో ఈనాడు వస్తున్న కొత్త ప్రక్రియల భవిష్యత్తు చెప్పడం కష్టమన్నారు. అవి నిలవడానికి పద్యో ముక్కాలాల అవసరమని పేర్కొన్నారు. శ్రీ సోమరాజు సత్యనారాయణరావు సుప్రసిద్ధ పత్రికా విలేఖరి మాట్లాడుతూ- ఇరవయ్యో శతాబ్దంలో పత్రికలు సాహిత్యాభివృద్ధికి తోడ్పడిన కృషిని సమీక్షించారు సమాజిక చైతన్యం. జాతీయత ప్రతిబింబించే రచనల అవసరం గురించి. మాట్లాడుతూ సద్విమర్శన ఈనాడెంతో అవసరమన్నారు గోష్ఠిని ముగింపచేస్తూ శ్రీ మాదిరాజు రంగారావు ఈ విమర్శనాత్మక వ్యాసాలన్నీ ఒలిపి సంకలనాలుగా ప్రచురించి. సాహిత్యంలో విమర్శనాత్మక దృష్టి పెంపొందింపచేస్తూ దాని అభివృద్ధికి ఈ సంస్థ కృషిచేస్తుందనీ. ప్రతి నెల ఒక ఉత్తమరచనపై ఈలాంటి గోష్ఠి ఏర్పాటు చేయబడుతుందనీ అన్నారు.

**PAGE 2**

AndhraBhoomi, Vol 4, 206, 29-04-1964